




షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




## సచివాలయ నిర్మాణ ఖర్చు
# రూ. 1500 కోట్లు

- ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక
- బిల్లులు మంజూరు చేయకుండానే నిధులను విడుదల చేసినట్లు గుర్తింపు
- రూ. 320 కోట్లకు పైగా నిధుల విడుదలకు ఎలాంటి ఆధారాలు లేవు
- ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు.

హైదరాబాద్

సచివాలయ నిర్మాణం, వ్యయం అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సచివాలయానికి వెచ్చించిన నిధులు, నిర్మాణం, నాణ్యత, ఐటీ పరికరాల కొనుగోలు అంశాలను తేల్చాలని విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. సర్కారు ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వింగ్‌ల వారిగా విచారణ మొదలుపెట్టింది. అయితే, ఈ విచారణలో సచివాలయం నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగినట్లు - మిగతా 3లో

# ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం



- దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది
- ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది
- రాష్ట్రంలో మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారు
- 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశాం
- కేసీఆర్ అలా చేయకపోయి ఉంటే చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేది
- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శ

నారాయణపేట

అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో - మిగతా 3లో




## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం
- ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
- భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోంది




## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

- అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం.. కొత్త మలుపు
- ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే.
- ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం




## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

- టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది
- ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది
- 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది
- త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు.
- టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి
- ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే
# అభివృద్ధి

- అవినీతికి పెద్దపీట వేశారు.. సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ఫైర్
- తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవి
- కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుంది
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



మెదక్

తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని కానీ ఆచరణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని - మిగతా 3లో

## యూఎస్ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

- "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది
- ఇది తీవ్రంగా కలవరచే అంశం
- ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది
- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్



## ఎల్ఆర్ఎస్ పేరుతో
# 50కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్లాన్

- ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా?
- కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్
- కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో
- కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు



పెద్దపల్లి

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నేడు పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తారా?. ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీ ఇదే(ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియో). ఇప్పుడు ఎందుకు మాట - మిగతా 3లో

## మహిళా కాంగ్రెస్ నాయకులను
# సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 21** :కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా శ్రీమతి మచ్చ కవిత జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గా శ్రీమతి సోగ్రాభి రెండో సారి ఆయా పదవుల్లో నియామకమైన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు .నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం లోకి రావడం లో మహిళా కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువ లేనిదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్నదని ఈ విషయాన్ని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు . ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవిత జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి లతో పాటు మాజీ కౌన్సిలర్ లు తిరుమల గంగాధర్ పుప్పాల ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం మధు తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరస్థుడు అరెస్టు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** మల్లాపూర్ మండలం లోని ముత్యం పేట గ్రామానికి చెందిన విద్యార్థి మామిడాల నితీష్ కుమార్ ఉన్నత చదువుల కొరకు లండన్ లోని యూనివర్సిటీలో సీటు గురించి ప్రయత్నం చేస్తుండగా టెలిగ్రామ్ యాప్ సెల్ ఫోన్ లో లండన్ లో ఉన్న ఒక వ్యక్తి తనకు తానుగా షణ్ముఖ కృష్ణ యాదవ్ అను వ్యక్తి తనది తిరుపతి నివాసం అని ఫోన్లో పరిచయం చేసుకొని నితీష్ కుమార్ ఊ ఏర్పడకుండా తాను లండన్ లో చదివి, ఉద్యోగం చేస్తున్నానని చెప్పి మాయమాటలతో నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి నువ్వు ఇక్కడికి వచ్చి ఇండియా డబ్బులతో ఫీజు కడితే ఎక్కువ ఖర్చు అవుతుందని నేను నా యొక్క బ్యాంక్ అకౌంట్ తిరుపతిలో ఉన్నదని (బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి టౌన్) అని వ్రాసి ఉన్న బ్యాంకు పాస్ బుక్ వాట్సప్ లో పెట్టి దాంట్లో నీవు డబ్బులు వేస్తే, ఇక్కడికి వచ్చిన తర్వాత నేను లండన్ కరెన్సీ తో యూనివర్సిటీ డబ్బులు కడతానని చెప్పగా మరియు కృష్ణా యాదవ్ యొక్క పాస్ పోర్ట్ కూడా వాట్సాప్ లో పెట్టగా, నితీష్ కుమార్ నమ్మి తన తల్లిదండ్రులకు చెప్పి, డబ్బులు అప్పు తీసుకొని వచ్చి కృష్ణ యాదవ్ యొక్క తిరుపతి లో ఉన్న బ్యాంక్ ఎకౌంటు కు ముత్యం పేట గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకు నుండి నితీష్ కుమార్ తల్లి మామిడాల లత తన అకౌంట్ లో నుండి 5,75,000 ఐదు లక్షల డెబ్బై అయిదు వేల రూపాయలు ఒకసారి, నితీష్ కుమార్ అకౌంట్ నుండి 25,000/- ఒకసారి ఇలా మొత్తం 6,00,000/- ఆరు లక్షల రూపాయలు పంపించారు. తర్వాత నితీష్ కుమార్ లండన్ లో ఉన్న కృష్ణ యాదవ్ ని నాకు సీట్ కు డబ్బులు కట్టినట్లు రసీదు పంపుతానని చెప్పావు ఇంత వరకు పంపలేదని అడగగా, అతడు పంపుతానని కొన్ని రోజులు చెప్పి, తర్వాత సెల్ ఫోన్ ఆఫ్ చేశాడు ఎన్నిసార్లు ప్రయత్నించినా మాట్లాడనందున మోసం చేసినట్లు గ్రహించి మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ను అప్పటి ఎస్సై 27-05-2023 రోజున కేసు నమోదు చేసి కృష్ణ యాదవ్ పై కోర్టు అనుమతితో జిల్లా ఎస్పీ ద్వారా ఎల్వోసి పంపించారు. తర్వాత కొద్ది రోజులకు నితీష్ కుమార్ తల్లిదండ్రులు డబ్బులు జమ చేసి ఇవ్వగా లండన్ వెళ్లిపోయి చదువుకుంటూ, అక్కడ కూడా కృష్ణ యాదవ్ గురించి వెతకగా ఎక్కడ దొరకలేదు. గురువారం రోజు ఉదయం కృష్ణ యాదవ్ లండన్ నుండి హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కు రాగా ఎయిర్ పోర్ట్ లో కృష్ణ యాదవ్ ని గుర్తించి పట్టుకొని ఇమ్మిగ్రేషన్ డిపార్ట్మెంట్ వారు సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి కి తెలుపగా, సీఐ వెంటనే హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కు మల్లాపూర్ ఎస్సై రాజుని పంపగా సాయంత్రం నాలుగు గంటలకు ఎయిర్ పోర్ట్ లో ఇమ్మిగ్రేషన్ అధికారుల అనుమతితో కృష్ణ యాదవ్ ను అదుపులోనికి తీసుకొని మెట్ పల్లి కి తీసుకు రాగా సిఐ అతనిని పూర్తిగా విచారించగా, తాను ఆరు లక్షల రూపాయలు నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి తన అకౌంట్లో డబ్బులు వేయించుకొని అట్టి డబ్బులు మా తండ్రి జయ రామయ్య ద్వారా నేను లండన్ కు తెప్పించుకొని వాడుకున్నాను. మా తండ్రి కూడా ఇట్టి నేరంలో సహకరించినాడని తన నేరం ఒప్పుకోగా అతనిని వివిధ సెక్షన్ల ప్రకారం శిక్షించాలని కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. సీఐ నిరంజన్ రెడ్డితో పాటు ఎస్సై రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇక నుండి ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడి అమాయకులను మోసం చేసి డబ్బులు తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ లు చేసి ఏదైనా మోసపూరిత విషయాలు చెప్పి నమ్మించినట్లయితే ప్రజలు గమనించి ఎవరికీ ఓటిపి లు గాని చెప్పకూడదని, ఏ అనుమానం ఉన్నా వెంటనే 1930 కి ఫోన్ చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సిఐ నిరంజన్ రెడ్డి ప్రజలకు సూచించారు




## యూత్ కాంగ్రెస్ బలోపేతానికి
# చిత్తశుద్ధితో కృషి చేస్తా పెంట ప్రణయ్ తేజ

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21:** వ్యక్తిగతంగా, రాజకీయంగా తనకు దారి చూపిన ఆ దేవతలు భౌతికంగా లేక పోయినా, వారు.. వదిలి వెళ్లిన ఆశయ సాధన కోసం ఒక శక్తిగా తనను నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటారని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో, పార్టీ నాయకుల మధ్య యువ క్రాంతి శిక్షణ తరగతుల సర్టిఫికెట్ ను మాజీ ఎమ్మెల్యే దంపతులు స్వర్గీయ కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల చిత్రపటం ముందుంచి నివాళులర్పిస్తూ.. ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడానికి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో, సోదర కార్యకర్తల తోడ్పాటుతో నిరంతరం కృషి చేస్తానని, అలాగే మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ కొమిరెడ్డి రాములు, జ్యోతక్క లు కాంగ్రెస్ పార్టీ పై తమకున్న క్రమశిక్షణ, విధేయత, అంకిత భావాన్ని తాను ఆదర్శంగా తీసుకొని అదే విధంగా ముందుకు నడుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసుద్దీన్, మారంపల్లి శంకర్, కాజా అజీమ్, టీ పీసీసీ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లి కొండ ప్రవీణ్, పొన్నాల ఎల్లేష్, బండి నాగరాజు, రాజేందర్, తిరుపతి, అశోక్, వేణు, నరసయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు



### అక్షర హైస్కూల్ స్కౌట్ విద్యార్థులు మెట్ పల్లి పోలీస్ స్టేషన్ సందర్శన

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** మెట్ పల్లి పట్టణంలో స్థానిక బస్ డిపో దగ్గర గల అక్షర హై స్కూల్ విద్యార్థులు స్కౌట్ శిక్షణలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ టౌన్ టూ ఎస్సై రాజు నాయక్ పాల్గొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతో పాటు సామాజిక బాధ్యత ఎలా ఉండాలి క్రమశిక్షణతో ఎలా ఉండాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు




### గంజాయి అమ్ముతున్న మోహన్ రావు పేటకు చెందిన బాణాల రాజు ను అరెస్టు చేసిన మేడిపల్లి పోలీసులు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 21:**జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన బాణాల రాజు అనే వ్యక్తి గత కొంత కాలంగా గంజాయి తాగడానికి అలవాటు పడి గంజాయి కొనడానికి డబ్బులు లేక గంజాయి ద్వారానే వ్యాపారం చేస్తే అధిక మొత్తంలో లాభం పొందవచ్చునని నిర్ణయించుకొని గత రెండు నెలల నుండి మెట్ పల్లి ప్రాంతానికి చెందిన గోల్కొండ హరీష్ వద్ద గంజాయి కొనుగోలు చేసి మేడిపల్లి భీమారం మండలాల పరిసర ప్రాంతాల్లో గంజాయి తాగే వ్యక్తులకు అమ్ముతున్నాడని మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ బ్రిడ్జి వద్ద బాణాల రాజు ఉన్నాడనే విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మేడిపల్లి ఎస్సై జి శ్యామ్ రాజ్ తన సిబ్బందితో పాటు నిందితుని పట్టుకొని అతడి వద్ద నుండి 190 గ్రాములు గంజాయి దాని విలువ దాదాపు 9500/- రూపాయల విలువ గల గంజాయి సీజ్ చేసి అతన్ని అరెస్టు చేసి తదుపరి కేసు విచారణలో భాగంగా రిమాండ్ కు తరలించినట్లు సిఐ సురేష్ బాబు తెలిపారు .ఎవరైనా వ్యక్తులు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్నా లేదా అమ్మినా గంజాయి సేవించినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని అంతే గాక యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని , భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని , పిల్లలను, వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని సిఐ బి సురేష్ బాబు సూచించారు


### నర్సరీ పశువుల పాక నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో రామకృష్ణ





**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ పైడి మడుగు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పశువుల పాక నిర్మాణాలు నర్సరీలను ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే డిమాండ్ కు అనుగుణంగా మొక్కలు పెంపకం జరగాలని పశువుల పాక నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని గ్రామంలో ఇంటి పన్ను వసూలు ఈ నెలాఖరు లోపు వంద శాతం పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. ఉపాధి హామీ పనుల్లో రోజు వారి కూలీలు 40 కి తగ్గకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. వీరి వెంట ఎపిఒ మమత, టిఎ స్రవంతి, శేఖర్ కార్యదర్శి పాల్గొన్నారు.

### లిఫ్టు లో ఇరుక్కు పోయిన బాలున్ని కాపాడిన హైడ్రా డీఆర్ ఎఫ్ బృందం






**షణ్ముఖ వెలుగు,సిటీ ప్రతినిధి, ఫిబ్రవరి 21 :** లిఫ్టు కు - స్లాబ్ కు మధ్య ఇరుక్కున్న ఆరేళ్ల బాలుడిని హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు శుక్ర వారం కాపాడాయి . వివరాల్లోకి వెళితే మాసాబ్ ట్యాంకు శాంతి నగర్ లోని మఫర్ కంఫర్టెక్ అపార్టుమెంటులో లిఫ్ట్ డోర్ కు గోడకు మధ్య 6 సంవత్సరాల అర్నవ్ ఇరుక్కున్నాడు అని హైడ్రా కు ఫిర్యాదు రాగానే డీఆర్ ఎఫ్ రంగంలోకి దిగింది. మధ్యాహ్నం 2 గంటలకు ఘటన జరిగినట్టు సమాచారం అందుకోగానే డీఆర్ఎఫ్ మొదటి బృందం 10 నిమిషాల్లో చేరుకుంది. తర్వాత మరో రెండు బృందాలు తోడయ్యాయి. గ్రిల్‌తో ఉన్న లిఫ్ట్ డోర్ తెరిచిన వెంటనే బయటకు వచ్చే క్రమంలో అంతస్తు స్లాబ్‌కు - లిఫ్ట్‌కు మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపోయి కిందకు జారి మొదటి అంతస్తు దగ్గర ఇరుక్కున్నట్టు నివాసితులు చెప్పారు. నాలుగు అంతస్తుల అపార్టుమెంట్‌లో మూడో అంతస్తులో పిల్లలతో ఆడుకుని లిఫ్టు ఎక్కి జారిపడినట్టు నివాసితులు తెలిపారు. లిఫ్ట్ ఎవరూ ఆపరేట్‌చేయకుండా ముందుగా కరెంటు కనెక్షన్ తొలగించారు. ఆ వెంటనే డీఆర్ఎఫ్ బృందాలు ఆపరేషన్ మొదలు పెట్టాయి. గ్యాస్ కట్టర్లు, ఫైర్ విభాగానికి చెందిన పనిముట్లుతో లిఫ్టు ఫ్రేమ్‌ను కట్ చేయడంతో పాటు స్లాబ్‌ను కూడా అతి కష్టమ్మీద కట్ చేసి బాలుడుని హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు కాపాడాయి. సరిగ్గా 4.35 గంటల ప్రాంతంలో బయటకు తీసి తల్లిదండ్రులకు అప్పగించి తర్వాత ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎ.యజ్ఞునారాయణ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ దత్తు ఆధ్వర్యంలో డీఆర్ ఎఫ్ బృందాలు ఈ ఆపరేషన్‌ను పూర్తి చేశాయి. లిఫ్టు ఫ్రేమ్‌లు కట్ట చేసి క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసి పిల్లాడిని సురక్షితంగా బయటకు తీయడాన్నిచూసిన స్థానికులు హైడ్రా బృందాలను అభినందించారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు బహుకరణ

**- విద్యతో నే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుంది**

**- అడ్డ గూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 21:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్డ గూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి శుక్రవారం ఉపాధ్యాయులతో కలిసి పరీక్షల ప్యాడ్ లు, పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన అనారు. తాను బాల్యంలో చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పదో తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి 2,500 రూపాయలు , రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.1500 మూడోవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 1000 రూపాయలు నగదు బహుమతి అందిస్తానని అన్నారు. క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు,మహేష్, యు నరేందర్, బి లక్ష్మణ్, ఎన్ వెంకటేష్, జోసెఫ్, స్వప్న, కళ్యాణి, అడ్డ గూడూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు పరిగల సత్యనారాయణ, తుప్పతి లక్ష్మి నారాయణ, అడ్డ గూడూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జగదీష్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు గండేలా రవి, షేక్ సమీర్, షేక్ సోహెల్, బాబు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి...రేవూరి ప్రకాశ్ రెడ్డి,వొడితల ప్రణవ్





**- హుజురాబాద్ నియోజకవర్గం చైతన్యవంతమైనది**

**- పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**- పార్టీ కో-ఆర్డినేటర్ ల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి,**

**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని,హుజురాబాద్ నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ,మండల కో- ఆర్డినేటర్ ల సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ సత్తా చాటాలని కో-ఆర్డినేటర్ లను కోరారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటరును నేరుగా కలవాలని సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడితే నే విజయం సాధిస్తామని పట్టభద్రుల సంక్షేమానికి




కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అది ఓటర్ లలోకి బలంగా తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్ట భద్రుల ఎమ్మెల్సీ మేనిఫెస్టో విడుదల



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21:** మెట్ పల్లి పట్టణ లోని జువ్వాడి కాంగ్రెస్ భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎన్నికల మానిఫెస్టో విడుదల చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేంద్ర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉందని తప్పకుండా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరపున గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా పట్టభద్రుల కు అభివృద్ధి ఫలాలు అందుతాయని కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ మనుగడ లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ గా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్ మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ గాజ రాజారెడ్డి సంతోష్ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, సూర్య ,పాటిల్ జాకీర్ పుల్లూరు వెంకటేష్, అజీమ్ నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 21:** మహా శివరాత్రి సందర్భంగా కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం నాడు ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కీసర గుట్ట చైర్మన్ తాటకం నారాయణ శర్మ, టెంపుల్ డైరెక్టర్లు ఉన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయండి: ఉప్పల్ ఎమ్మెల్యే





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 21:** జల మండలి ప్రధాన కార్యాలయంలో జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలో పరిష్కరించాల్సిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ లైన్ అభివృద్ధి పనుల కొరకు నిధుల మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,పన్నాల దేవేందర్ రెడ్డి లు కోరారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ - హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,బైరి నవీన్ గౌడ్,నేమూరి మహేష్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన వారిని వొదిలేసి చైర్మన్ కు నోటిసులా

**అవినీతి ఆరోపణలు వ్యతిరేకించిన యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న**





**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి ఫిబ్రవరి 21** :అవినీతికి పాల్పడిన సిఇఒ ను వదిలేసి చైర్మన్ కు నోటిసులు ఇస్తారా అని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. శుక్రవారం సహకార సంఘం లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో చైర్మన్ గా ఎన్నికైన తమ పాలక వర్గం లో పనిచేసిన పాత సిఇఒ తిరునగిరి మధుకర్ చేసిన అక్రమాలకు స్పందించిన యామాపూర్ సహకార సంఘం పాలకవర్గం జగిత్యాల జిల్లా సహకార సంఘం అధికారి అవినీతి కి సంబంధించిన అధారాలు చూపి సిఇఒ మధుకర్ ను 2021 సంవత్సరంలో తొలగించాలని తీర్మాణం చేశామన్నారు. అవినీతి చేసిన సిఇఒ ను జిల్లా ఉన్నత అధికారులు వదిలేసి ఫిబ్రవరి 3 వ తేదీన తమకు నోటీసులు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. సదరు సిఇఒ ఆస్తులను జప్తు చేసి యామాపూర్ సహకార సంఘంలో పనిచేసిన సిఇఒ నుండి డబ్బులు రికవరీ చేయాలని చైర్మన్ రాజన్న జిల్లా సహకార సంఘం అధికారులను కోరారు. తాము ఎలాంటి అవినీతి పాల్పడక పోయిన ప్రస్తుత జగిత్యాల జిల్లా డిసిఒ నోటిసులు ఇవ్వడం పైన హైకోర్టు ద్వారా స్టే తిసుకున్నట్లు పేర్కొన్నారు

## వరద నీటి కాలువ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ హమీద్ పటేల్

**డివిజన్ లో మౌలిక వసతులు సంపూర్ణంగా ప్రజలకు అందించడమే ధ్యేయంగా పని చేస్తాం -కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్**




**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21:**కొండాపూర్ డివిజన్ పరిధిలోని, మాదాపూర్ లోని గఫూర్ నగర్ లోని జీహెచ్ఎంసీ పార్కు వద్ద 11.55 పదకొండు కోట్ల ఏభై ఐదు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో, స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) కు స్థానిక నాయకులతో కలసి, పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,సీనియర్ నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఒక ఫైనాన్సియల్ క్యాపిటల్ నియోజకవర్గమని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ వచ్చామని, ఇక ముందు కూడా మరింతగా అభివృద్ధి పథంలో తీసుకు వెళతామని అన్నారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. .కొండాపూర్ డివిజన్ ఒక హైటెక్ డివిజన్ గా పేరు గాంచిందని,డివిజన్ లోని సాఫ్ట్వేర్ కంపెనీలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు ఒకప్పటి బస్తి లు ఇప్పుడు మౌలిక వసతులతో కూడిన కాలనీ లుగా అభివృద్ధి చెందాయని అదే స్థాయిలో గ్రేటర్ కమ్యూనిటీ కాలనీలు పెరిగాయని అన్నారు. కొండాపూర్ డివిజన్ ను మరింతగా అభివృద్ధి చేసి, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ను, తెలంగాణ రాష్ట్రం లోను ప్రథమ స్థాయిలో నిలబెట్టడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఊట్ల కృష్ణ, మల్లెల శ్రావణ్ యాదవ్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, మంగళరాపు తిరుపతి, శ్రీనివాస్ చౌదరి, బుడుగు తిరుపతి రెడ్డి, రజనీకాంత్, నరేష్ ముదిరాజ్, వినయ్, పిఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఫ్యాక్స్ చైర్మెన్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు ఆర్థిక సహాయం అందజేత



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 21:** గత రెండు రోజుల క్రితం ఎల్లారెడ్డి పేట మండలంలోని పదిర గ్రామంలో మృతి చెందిన బాసి రెడ్డి పెంటారెడ్డి కుటుంబ సభ్యులను జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు,ఎల్లారెడ్డి పేట ఫ్యాక్స్ చైర్మెన్ గుండారపు క్రిష్ణా రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రేపాక రామ చంద్రారెడ్డి, కుంబాల మల్లారెడ్డి మద్దుల బుగ్గారెడ్డి,కుంబాల లక్ష్మారెడ్డి , గుజ్జుల రాజిరెడ్డి లు పాల్గొన్నారు.

## గోవిందారం కు చెందిన ఆర్. తిరుపతి కి ఎల్వోసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


ULA SRINIVASULU,
LLM., MBA.,
. TO CHIEF MINISTER
RNMENT OF TELANGANA

Room No.3, 6
Dr.B.R.Ambedkar Te
Secretariat Hy
Ph.No. 040-2
Fax No. 040-2

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2011/CMRF-LOC/2025, Dated:20-02-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:18-02-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri R. Thirupathi, C/O Sri R. Bhaskar, H.no.3-65, Govindaram, Bhimaram, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only) to undergo Nephrology.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Sri R. Thirupathi,
C/O Sri R. Bhaskar,
H.no.3-65, Govindaram, Bhimaram,


**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 21:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండల గోవిందారం గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేయగా నే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చించి ప్రత్యేక చికిత్స అందించాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. ఎల్వోసి మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యే విప్ అది శ్రీనివాస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడీ పుల్లూరి దేవయ్య లకు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## కో ఆర్డినేటర్ సమీక్షా సమావేశంలో రేవూరి,వొడితల

**భవిష్యత్ అంతా కాంగ్రెస్ దే**

**పట్టభద్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 21:** పదేళ్లు కేంద్ర,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలు నిరుద్యోగుల విషయంలో అన్యాయం చేశారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కో ఆర్డినేటర్ ల సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశంలో జమ్మికుంట పట్టణ, వీణ వంక మండల కో ఆర్డినేటర్ లు హాజరు కాగా అనంతరం వారు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి,పార్టీ నిలబెట్టిన అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకుని ఒక్క ఓటు కూడా తప్పకుండా ఓటు వేసే వరకు బాధ్యత తీసుకోవాలని కోరారు. పట్టభద్రుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలోనే వారి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం చొరవ చూపిస్తుందని అన్నారు. గడచిన ఏడాదిలో దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వనటువంటి ఉద్యోగాలు తెలంగాణ ప్రభుత్వం 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, నియామకాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఫ్లెక్సీ



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 21:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్ విద్యాసంస్థల యజమాని వి నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాగా ఎలక్షన్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన క్రమంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఆత్మీయ సమ్మేళనం ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇది గమనించిన విద్యార్థి సంఘాల నాయకులు గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ అధికారులను కోరారు. కోరిన వెంటనే మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థి సంఘాలు.

## మల్లాపూర్ కనుక సోమేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై రాజు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 21:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండల కేంద్రంలో శివరాత్రి రోజున జరిగే శ్రీ కనక సోమేశ్వర స్వామి జాతర సందర్భంగా గురువారం ఎస్సై రాజు తో కలసి కమిటీ సభ్యులు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 24 నుండి 28 వరకు ఐదు రోజులు ఉత్సవాలు జరుగనున్నాయి. మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటూ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో వచ్చి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** జలమండలి ప్రధాన కార్యాలయం లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ రెడ్డి ను మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన డ్రైనేజీ వ్యవస్థ మరియు వాటర్ వర్క్ పలు సమస్యలపై చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరి గురించి చర్చించారు .ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, ఖైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ప్లే-జోన్, మదర్ ఫీడింగ్ రూం ను ప్రారంభించిన కమిషనర్ అవినాష్ మహంతి








**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ప్లే-జోన్ అలాగే మదర్ ఫీడింగ్ రూం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ మహంతి మాట్లాడుతూ మదర్ ఫీడ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏందంటే కంప్లైంట్టర్ గాని పోలీస్ స్టాఫ్ గాని ఎవరైనా తమ బిడ్డలకు పాలిచ్చే పరిస్థితి ఉన్నప్పుడు బహిరంగంగా పాలు ఇవ్వడం కొంచెం ఇబ్బందికరంగా ఉంటుందని కాబట్టి వారి కోసం ప్రత్యేకంగా ఒక రూమ్ ఏర్పాటు చేసి అక్కడ వారికి సౌకర్యాలు ఏర్పరచడం జరిగింది. దాని ద్వారా తల్లిని తల్లితనాన్ని గౌరవించడం అలాగే తల్లికి ప్రత్యేక స్థానం కల్పించడం అన్నారు. అలాగే ఈ ప్లేయర్ జోన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే భార్యా భర్తల గొడవలు జరిగినప్పుడు అలాగే వేరే వివాదాలు జరిగినప్పుడు వారితో పాటు వారి పిల్లల్ని కూడా తీసుకొని పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇవ్వడానికి వస్తారు. విచారణ జరుగుతున్న లేదా కౌన్సిలింగ్ చేస్తున్నప్పుడు ఆ పిల్లలు అక్కడే ఉన్నట్లయితే వారి ముందు వాళ్ళ పేరెంట్స్ ని మందలిచ్చినప్పుడు ఆ చిన్న లేత మనసులు నొచ్చుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ సమయంలో వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లే- జోన్ లో పిల్లలు ఆడుకుంటారని దానితో విచారించడానికి సమయం దొరుకుతుందని తెలిపారు. భవిష్యత్తులో వీటి వల్ల మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డిసిపి బాలానగర్ జోన్ కే. సురేష్ కుమార్, ఎసిపి బాలానగర్ హనుమంతరావు జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు

## ఇదెక్కడి న్యాయం, స్వచ్ఛ అటో టిప్పర్ రిక్షా కార్మికులపై మరో పిడుగు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 21:** తెలంగాణ స్వచ్ఛ అటో టిప్పర్ రిక్షా డ్రైవర్స్ పై ఆర్టిఒ రోడ్డు టాక్స్ పిడుగు వేసి వేదింపులకు గురి చేస్తున్న వైనం ఇది జీహెచ్ఎంసీ జంట నగరాల ప్రాంతాల్లో రోజూ చెత్త సేకరణ చేసే కార్మికులను ఒక వైపు అధికారుల వేధింపులు,మరో వైపు లంచగొండి అధికారుల వేధింపులకు గురవుతున్న తరుణంలో వారిపై ఆర్టిఐ అధికారులు రోడ్డు టాక్స్ చెల్లించాలని నోటీసులు ఇవ్వడంతో దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు ఇది వాస్తవం 2016 అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ చెత్త సేకరణ నిమిత్తం 4500 స్వచ్ఛ అటో టిప్పర్ లను ప్రవేశ పెట్టి ఇంటింటికీ కార్మికులు చెత్త సేకరణ చేయడం డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుంది. చెత్త సేకరణ చేసే కార్మికులు ఇంటింటికీ యాభై రుపాయలు వసూలు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ ఆటో టిప్పర్ డ్రైవర్స్ వారే ఆటో బాగోగులు చూసుకుని దాని మేయింటేన్ చేసుకుని పది వేలకు పైగా స్వంత ఖర్చులతో కాలం గడుపుతున్నారు.
ఇదిలా ఉండగా ఈ స్వచ్ఛ అటో టిప్పర్ రిక్షా డ్రైవర్స్ ను అధికారులు,అనధికారులు కక్కుర్తి పడి వేదింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ స్టేట్ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జీహెచ్ఎంసీ నగర పాలక సంస్థకు చెందిన స్వచ్ఛ అటో



TELANGANA MUNICIPAL SWACHH AUTO TIPPER & RIKSHA DRIVERS JOINT ACTION COMMITTEE - JAC
B. CHENNAIAH
A. MALLIKARJUNA
RAMAKRISHNA
BHANU KIRAN
Publicity Secretary :
M. ANJI
P. SANJEEVA
A. JAYANNA
Treasurer :
G. VENKATESHWAR RAO
Executive Members :
RANGA SWAMY
SHANKER
BIKSHAPATHI
VENKATESH
NANI
LAXMAN
DURGESH




టిప్పర్స్ పై తాజాగా ఆర్టిఒ అధికారులు రోడ్డు పై తిరుగుతున్న ఈ ఆటో లకు టాక్స్ చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు. ఒక్కొక్క ఆటో కు నలభై వేల నుంచి యాభై వేలు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు .
ఎనిమిది సంవత్సరాల నుంచి లేనిది ఇప్పుడు రోడ్డు టాక్స్ చెల్లించాలని వేధింపులు గురి చేయడం ఏమిటని భయాందోళనలకు గురయ్యారని తెలంగాణ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ చైర్మన్ ఎత్తరి గోపి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ స్వచ్ఛ ఆటోల రోడ్డు టాక్స్ ప్రభుత్వం మాత్రమే చెల్లించాలని చైర్మన్ గోపి శుక్రవారం నాడు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ విషయంలో స్పందించి చెత్త సేకరణ కార్మికులకు న్యాయం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఎత్తిరి గోపి తో పాటు ప్రైవేటు డ్రైవర్స్ చైర్మన్ చెవిటి వెంకన్న, జేఏసీ కోశాధికారి వెంకటేశ్వరరావు, నిజాంపేట్ స్వచ్ఛ అటో అధ్యక్షుడు డబ్బుల మల్లికార్జున,అంజి, సూరి, ఎల్బీనగర్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ తదితర నేతలు కూడా ఉన్నారు.

## అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమన్వయంతో విధులు నిర్వహించాలి :సిడి పిఓ ఉమా రాణి

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 21:** అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమన్వయంతో పనిచేసి పిల్లలపై శ్రద్ధ వహించి వారిని ఆరోగ్య వంతులుగా మార్చాలని సిరిసిల్ల ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా రాణి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం
ఎల్లారెడ్డి పేట, వీర్నపల్లి మండలాల అంగన్వాడి ఆయాలకు ఏర్పాటు చేసిన సమావేశంలో సి డి పి ఓ పాల్గొని అంగన్వాడీ కేంద్రాల్లో పని చేసే అయాలకు పలు సూచనలు చేశారు.
అంగన్వాడి ఆయాలు విధిగా సమయపాలన పాటించాలని, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలని పిల్లలకు, గర్భిణీలకు,బాలింతలకు చేసే వంటలో శుభ్రతను పాటించాలని ,రుచికరంగా ఆహారం అందించాలని కోరారు.
అంగన్వాడి టీచర్ అంగన్వాడి హెల్పర్ లు సఖ్యతతో ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడి టీచర్,అంగన్వాడి హెల్పర్ లో ప్రమోషన్, నియామకం, ట్రాన్స్ఫర్ లను పొందడానికి వున్న నియమ నిబంధనల గురించి వారికి సిడిపిఒ వివరించారు. ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట,గొల్లపల్లి, వీర్నపల్లి సెక్టార్ ల లోని అంగన్వాడీ ఆయాలు, సూపర్ వైజర్ లు గుమ్మడి కళావతి ,ఎన్ సంతోషి లతో పాటు రెండు మండలాల అంగన్వాడీ కేంద్రాల ఆయాలు పాల్గొన్నారు.





## మహిళలను అత్యాచారం చేసి హత్య చెందిన కామాంధులను కఠినంగా శిక్షించాలి

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 21:** సంచార జాతి మహిళల అత్యాచారం హత్య పై గొల్లపల్లి లో కొవ్వొత్తులతో నిరసన తెలిపిన బేడ బుడగ సంఘం నాయకులు సంచార జీవనం చేసే మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు . కర్ణాటక రాష్ట్రం లోని యాదగిరి జిల్లాలోని ఇంద్రాన గర్ కు చెందిన ఇద్దరు బేడ బుడగ జంగం మహిళలను కామాంధులు అత్యాచారం చేసి చెరువులో పడేసి హత్య చేయడం అమానుషమని బేడ బుడగ జంగం ,జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరి పాట వేణు పిలుపు మేరకు బుడగ జంగాలు ఎల్లారెడ్డి పేట మండలం లోని గొల్లపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. అత్యాచారం,హత్యకు గురైన మహిళలకు నివాళులు అర్పించారు. సంచార జాతికి చెందిన బేడ బుడగ జంగాల మహిళలు జీవన ఆధారం కొరకు గ్రామాల్లో సంచరిస్తుండగా వారిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన ఆరుగురు నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. హత్యకు గురైన ఇద్దరు మహిళల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, బేడ బుడగ జంగాల మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డొక్క రాజేష్, విభూది హనుమంతు విభూది రవీందర్ కిష్టయ్య మైసయ్య దుర్గయ్య తిరుపతి బాలకిషన్ సతీష్ వెంకటేష్ నర్సింలు సంపత్ తదితరుల తో పాటు పలువురు కులస్తులు పాల్గొన్నారు

